విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు : పాఠశాల అభివృద్ధి ప్రణాళిక (2023-24), ఆవాస ప్రాంత అభివృద్ధి ప్రణాళిక(సూక్ష్మ ప్రణాళిక)పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేటూరు పాఠశాల సముదాయ సమావేశము శనివారం రేటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్, హెచ్ఎం ఎస్.రాజారత్నం అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల సముదాయ కార్యదర్శి, రిసోర్స్ పర్సన్ గేరా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు, పాఠశాలకు, విద్యార్థులకు అవసరమగు వివిధ సౌకర్యాల నిర్వహణకు అభివృద్ధి ప్రణాళికలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను అత్యంత పారదర్శకంగా తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల, కొండపాటూరు ప్రధాన ఉపాధ్యాయులు శీలం అంకారావు, రేటూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ రసూల్, పి.వెంకటేశ్వరరావు, కె.కల్పన, గౌస్ జానీ, తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

నెరవేరని నోట్ల రద్దు లక్ష్యాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాన్యుడి జీవి తాన్ని అల్లకల్లోలం చేసిన పెద్దనోట్ల రద్దుపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఎలా ఉన్నా ఆ నోట్ల రద్దు లక్ష్యాలు ఒక్కటీ నెరవేరలేదని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అవగాహన సంస్థ కార్యాలయంలో 'నోట్ల రద్దు ప్రక్రియ'పై చర్చా శనివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ దేశానికి ఎనలేని దుస్థితిని, ఆర్థిక పతనాన్ని తెచ్చిపెట్టిన మితిమీరిన అధికార చర్యను సరిదిద్దలేమనే సుప్రీంకోర్టు నిస్సహాయతను ఈ మధ్య పెద్దనోట్లపై ఇచ్చిన తీర్పు తెలియజేస్తుందన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన పెద్ద నోట్ల రద్దు లక్ష్యాలు ఏమాత్రం నెరవేరలేదని తెలిసినా సుప్రీంకోర్టు మాట్లా డలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీనియర్ అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి మాట్లా డుతూ నల్లధనాన్ని వెలికితీయటం, నకిలీ కరెన్సీ సమస్యను తుదముట్టించటం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా చేయటం, అవినీతిని నిర్మూలించటం, ఆర్థిక వ్యవస్థలో నగదు చలామణిని లక్ష్యాలుగా పేర్కొన్నారన్నారు. వాటిల్లో ఏ ఒక్కటీ నెరవేరలేదని, దీనికి విరుద్ధంగా ప్రజల్లో చలామణిలో ఉన్న కరెన్సీ పెద్దనోట్ల రద్దు సందర్భంగా 17.7లక్షల కోట్ల నుంచి ఇప్పుడు 30.88లక్షల కోట్లకు పెరిగిందని ఆర్‌బీఐ తెలియజేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, ఇందుశేఖర్, వెంకటరత్నం పాల్గొన్నారు.

జగన్‌ది నియంత పాలన

విశాలాంధ్ర-తాడికొండ : ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్య దర్శి ముప్పాళ్ళ శివశంకరరావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో1ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శనివారం అడ్డరోడ్డు సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జీవో కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శివ శంకర్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ వివిధ రూపాలలో ఆందోళనలు తెలిపే హక్కు ఉందన్నారు. అయితే ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు, నాయకులు గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాడు దేవుని దయ, జాల, మరియదాసు, సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలోని టెన్నిస్ కోర్టులలో సీనియర్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌ను శనివారం కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కమీషనర్ సెంట్రల్ టాక్స్ (సీజీఎస్టీ) ఎం.ఆర్.ఆర్.రెడ్డి, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శామ్యూల్ జోనాథన్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. టెన్నిస్ ఆడటం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. క్లబ్ కార్యదర్శి, అసిస్టెంట్ కమిషనర్ (సీజీఎస్టీ) సెంట్రల్ టాక్స్ సిహెచ్ విల్సన్ బాబు మాట్లాడుతూ ఈ పోటీలు పురుషుల 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్ కేటగిరీలలో డబుల్స్ ఈవెంట్లలో ఎన్‌టీఆర్ స్టేడియం, బిఆర్ స్టేడియం, ఎల్‌పీఎస్‌లలో జరుగుతా యని తెలిపారు. పోటీలలో దాదాపు 150 ఎంట్రీలు వచ్చాయని, విజేతలకు ప్రైజ్ మని అందజేస్తామని తెలిపారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. తదుపరి టెన్నిస్ ఆడి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో మాజీ కార్యదర్శి డా. రసూల్, కే.రాజు, బాపిరెడ్డి, ఎస్పీ (పిఓటి) శివారెడ్డి పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr & 1st Floor, D.No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A.No. 502/2020

Between :
Dena Bank, Now Bank of Baroda, Guntur, Rep., by its Chief Manager ....**Applicant**
And
M/s. Vijaya Maruthi Cotton Traders and 4 others ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

D-1: Vijaya Maruthi Cottons, Rep. by its Prop: Yenuganti Subba Rao, S/o Nagaiah, R/o. D.No:45, Gangamma Estate, Etukuru Road, Guntur-522004, Andhra Pradesh.
D-2: Sri Yenuganti Subba Rao, S/o Nagaiah, R/o. D.No: 20-18-99/3, D.S. Nagar, Guntur-522002, A.P.
D-3 : Sri Pinnika Venkata Subbaiah, S/o Nagaiah, Kellampalle, Marripadu Mandalam, Prakasam District-523240, A.P.
D-4 : Sri Punuganti Guravaiah, S/o Ankaiah, R/o. D.No.20-18-3063, 5th line, D.S. Nagar, Sangadigunta, Guntur-522003, A.P.
D-5 : Sri Kamma Srinivasa Rao, S/o Venkateswarlu, R/o. D.No:2-69A, Padamati Venkatapuram, Donakonda, Prakasam District-523305, Andhra Pradesh. ..... Defendants

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 10.03.2023 to answered the claim, 2) You are directed to collect the annexure on your appearance before the Tribunal, 3) If you intended to file any documents you may file the same with a list along with the written statement, 4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed, 5) Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.

Given under my hand and seal of the Tribunal on this the 2nd day of January, 2023 At Visakhapatnam.

Signature of the Offficer - Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam.

చీకటి జీవోపై నిరసనల సెగ..

- జిల్లావ్యాప్తంగా ప్రతుల దగ్ధం
- ఇది చెత్త జీఓ: రాజకీయ పార్టీలు
- రద్దు చేయకుంటే ఉద్యమం తీవ్రం : ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఓ1 రద్దు చేయాలని కోరుతూ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. ఈ సందర్భంగా జీఓ ప్రతులను దగ్ధం చేసి భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలంటూ నినదించాయి. సీపీఐ, సీపీఎం, తెలుగుదేశం, జనసేనలతో పాటు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎంసీపీఐయూ, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల నేతలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గనిరాజు, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కాల్వ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటి పాలన సాగుతోందనడానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓనే నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులలో అసంతృప్తి పెల్లుబీకి ప్రజా ఉద్యమాల హోరు పెరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా జీఓ 1ని తీసుకువచ్చిందని విమర్శించారు. ఇటువంటి జీఓలతో ప్రజా ఉద్యమాలను అణచలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఉద్యమాలు చేస్తున్న తనకేమి పట్టనట్లు జగన్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పాదయాత్రలు చేసుకుని నేడు

జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ఎందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. ఎన్ని చీకటి జీఓలను తెచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పతనాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. చీకటి జీఓను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంతరావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నెలకుదురు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ అధ్యక్షులు జంగాల చైతన్య, ప్రధాన కార్యదర్శి షేక్ వలి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, జన సేవాదళ్ నాయకులు నూతలపాటి చిన్న, ప్రజా నాట్యమండలి నగర కార్యదర్శి చెవుల పున్నయ్య, సీపీఐ నాయకులు జి.సురేష్ బాబు, ఎన్.దేవానాయక్, బి.శశి, బి.వెంకటేశ్వర రెడ్డి, జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, జ్ఞాన్ దీప్, బోసు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో: గుంటూరు రాజీవ్ గాంధీభవన్‌లో డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్

ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 1ని రద్దు చేయాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ భారతీయుల మీద కక్షసాధింపు చర్యలో భాగంగా 1861లో బ్రిటీష్ వారు ఎలా చట్టాన్ని తీసుకువచ్చారో ఇప్పుడు జగన్ జీఓ1ని తీసుకువచ్చారన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి తెచ్చిన ఈ జీఓను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉడా మాజీ అధ్యక్షులు వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, జక్కా శ్రీనివాస్, వెంకటరెడ్డి, గడ్డం పాల్, రాధ, సుధీర్, సయ్యద్ సుభాని, రామకృష్ణ, సందీప్, కరీమ్, బాబు రావు, కిషోర్, మల్లెల మోషే, మల్లవరపు చిన్న, నాగుల్ మీరా, గోళ్ళ విజయ్, శ్రీనివాస్, ఇస్మాయిల్, నజ్మా, సలాం, పరిసుద్ద నాగేశ్వరరావు, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్వోప్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకే)పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున కొనియాడారు. శనివారం గుంటూరు లోని క్యాంపు కార్యాలయంలో దేవరపల్లి కొండలరావు(డీకే)ను మంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కొండలరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు చేస్తున్న సేవలను లండన్‌లోని ఐఎస్ఓ సంస్థ గుర్తించి 'బెస్ట్ క్వాలిటీ మేనేజ్‌మెంట్' పురస్కారం ఇవ్వడం హర్షనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వ్యక్తిగతంగా కొండలరావు కూడా పేదలకు చేసే సేవా కార్యక్రమాలకు అండగా నిలబడతానని అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్- జాషువా-పూలే-పెరియార్-లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ పాల్గొన్నారు.

జీఓ1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో శనివారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించి జీవో ప్రతులను కాల్చారు. ధర్నాకు టీడీపీ నాయకులు మాదల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గొంతు నొక్కే జీవోను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ పొన్నూరు మండలం నాయకులు బుర్రు రామారావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించడం చేతకాక అప్రతిష్ట పాలు చేసే విధంగా జీవో తీసుకొచ్చారన్నారు. ధర్నాలతో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు, టీడీపీ నాయకులు బాబురావు, షేక్ బాజీ, లక్ష్మినారాయణ, ఆరే ప్రసాదు, పట్టణ అధ్యక్షులు అహ్మద్, ఏఐటీయూసీ నాయకులు గుంటూరు ఏడుకొండలు, హనీఫ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో శనివారం 27వ వార్డులో ప్రభుత్వం నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వంపై అభిప్రాయాలు తెలియజేయమని కోరారు. ప్రజలు వారి సమస్యలను శివకుమార్‌కు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. భవిష్యత్‌లో ప్రజలకు మేలు చేసే లక్ష్యంతో ప్రభుత్వం కొనసాగుతుందని అందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, 27వ వార్డు సమన్వయ కర్త రావిప్రశాంతి, వైయస్సార్ సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిసంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసనసభ్యులు ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. స్థానిక మండ ల పరిషత్ కార్యాలయ ఆవర ణలో శనివారం పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొత్తగా 294 మందికి పింఛన్లు మంజూరయ్యాయని మండలంలో 10,238 మందికి రూ.2.8 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీ విమర్శలను తిప్పి కొట్టారు. కార్యక్రమంలో తాసిల్దారు ఫణీంద్ర బాబు, ఇన్చార్జి ఎండిఓ బిక్కు మహేష్ బాబు, ఏపిఎం సాంబశివరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన ర్యాంకుకు సహకరించాలి: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి మెరుగైన ర్యాంకు తీసుకురావడానికి ప్రజలందరూ నగర పాలక సంస్థకు సహకరించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాలులో వివిధ విభాగాలలో స్వచ్ఛత పాటించడంలో ఆదర్శంగా నిలిచినా వారికి స్వచ్ఛ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరం గత ఏడాదితో పోల్చితే ఉత్తమ ర్యాంకు సాధించడానికి నగర పాలక సంస్థ విస్తృత చర్యలు తీసుకుంటుందన్నారు. నగర ప్రజలు కూడా వ్యర్థాలను రోడ్ల మీద కాలువల్లో వేయకుండా సహకరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్మెంట్లు, రెస్టారెంట్లకు స్వచ్ఛతపై పోటీలు నిర్వహించామని, దీని ద్వారా అన్ని వర్గాలను నగర పరిశుభ్రతలో భాగస్వాములను చేయడమేనన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలతో అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి, ఎం.హెచ్.ఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సమాచార హక్కు చట్టం 2005 పై అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజ తెలిపారు. శనివారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నగరపాలక సంస్థ మినిస్టీరియల్ సిబ్బంది, సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత సమయంలో, లభ్యతలో ఉన్న సమాచారంను అందించాలన్నారు. అనంతరం ఎన్.జి.ఓ.అసోసియేషన్ నగర కార్యదర్శి ఎంఎన్ మూర్తి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్గించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్.ఈ.భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, సూపరిండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్‌ల్లో లాం నవమి సత్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో 40వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో మహిళా క్రీడాకారిణి లాం నవమి అత్యుత్తమ ప్రదర్శన చేశారు. మొదటిరోజు శుక్రవారం జరిగిన స్టేట్ మీట్ లాంగ్‌జంప్‌లో గోల్డ్‌మెడల్, హడిల్స్ 100మీటర్స్‌లో రెండవ స్థానంలో నిలువగా... శనివారం జావలిన్‌త్రోలోనూ రెండవ స్థానం దక్కించుకుని మొత్తం మూడు పతకాలు కైవసం చేసుకుంది. దీంతో షేక్ లాల్ వజీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నజీర్, సంఘ కోశాధికారి సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ లేలే షావలీ ఆమెను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విశాఖపట్నం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో గత రెండు రోజులుగా 600మంది క్రీడాకారులతో జరుగుతున్న 40వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు శనివారంతో ముగిశాయి. అయితే ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం సాధించుకోగా..పురుషుల ఛాంపియన్‌షిప్‌ను గుంటూరు కైవసం చేసుకుంది. ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని)పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని సెలెక్ట్ చేసి త్వరలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపిక చేస్తారు. ముగింపు పోటీల్లో ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.నజీర్, సంఘ కోశాధికారి సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ లేలే షావలీలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ మండల్ కమిషన్ రిపోర్టును తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : బి.సి.మండల్ కమిషన్ రిపోర్టును తక్షణమే అమలు చేయాలని శనివారం తెనాలి పట్టణంలో గొప్ప చైతన్య ర్యాలీ నిర్వహించారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో దామాషా పద్ధతిన ప్రాతినిథ్యం దక్కాలనే అంశంపై చారిత్రక నేపథ్యం జరిగింది. తెనాలి చినరావూరు పార్కు దగ్గర నుంచి తెనాలి పట్టణంలో ర్యాలీ కొనసాగింది. బి.సి.సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు ర్యాలీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, విద్యార్థులు, బాలబాలికలు భారీగా ర్యాలిలో పాల్గొన్నారు. ఎడ్లబండ్లు, అలంకరించిన ఆటోలతో కొనసాగింది. సుల్తానాబాద్ నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు మీదగా చినరావూరు పార్కు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జానపద కళారూపం కోలాటం, కర్రసాము, డప్పుల విన్యాసాలు, ఇతర జానపద కళారూపాలు ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా కేశన శంకరరావు మాట్లాడుతూ మండల కమిషన్ సిఫార్సులు అన్నింటిని అమలు జరిగేటట్లు మేధావులు, రాజకీయ నాయకులు కృషి చేయాలన్నారు. ఓ.బి.సి.ల జీవితాలలో వెలుగులు చూడాలంటే మండల కమిషన్ సిఫార్లులన్నింటిని అమలు జరిపేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావల్సిన అవసరాన్ని వివరించారు. బి.సి. సంఘ జాతీయ కార్యదర్శి క్రాంతికుమార్, నియోజక వర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కిరణ్, తెనాలి పట్టణ అధ్యక్షులు ద్వారకానాథ్, జిల్లా మహిళా కన్వీనర్ కె.శ్రీలక్ష్మి, కొల్లూరు మండల మహిళా అధ్యక్షురాలు కుర్రా సుజాత, నాయకులు గురుబ్రహ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఫిర్యాదులు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర- గుంటూరు కార్పొరేషన్: వివిధ శాఖల ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత కార్యాలయాలకు పంపుతామని, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖరరావులతో కలసి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 20 మంది ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించి ప్రతి కార్యాలయంలో రిజిష్టర్‌ను నిర్వహించాలని కోరారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు కలక్టరేట్‌కు నివేదించాల్సి ఉంటుందన్నారు. అందిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల పరిష్కార పరిధిలో వున్నట్లయితే ఆ మేరకు జిల్లా అధికారులు వారి ఉన్నతాధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిఈఓ శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి మనోరంజని, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, డీపీవో కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ నిధులు.. నవరత్నాలకా..?

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్సీ కార్పొరేషన్ నిధులు మొత్తం నవరత్నాలకే మళ్లిస్తే రాష్ట్రంలోని ఎస్సీలు ఎలా అభివృద్ధి చెందుతారని, ఇక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రయోజనం ఏమిటని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మానుకొండ శివప్రసాద్ ప్రశ్నించారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శివప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకు మళ్లించడంపై హైకోర్టు మండిపడిన సంగతిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 27 దళిత పథకాలను రద్దు చేసి దళితులకు అన్ని విధాలుగా జగన్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7000 కోట్లు కేటాయిస్తే పేద ఎస్సీ యువత స్వయం ఉపాధి కల్పన కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. వేలకోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితుల నోట్లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మట్టి కొట్టారన్నారు. టీడీపీ హయాంలో దళితుల అభ్యున్నతి కోసం వేల కోట్లు ఖర్చు చేసి దళితుల సంక్షేమానికి చంద్రబాబు పాటు పడ్డారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డికి దళితులే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

చలో కావలి విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి: దళితులపై జరుగుతున్న వరుస దాడుల నిరసనగా రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆదేశాల మేరకు చలో కావలి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు మంగళగిరి నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి పేర్కొన్నారు. మంగళగిరి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారం చేపట్టినప్పటినుంచి దళితులపై అనేక దాడులు, హత్యలు, దమనకాండలు నిరంతరం జరుగుతున్నాయని, దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వారిని అణిచివేసే కార్యక్రమం చేయడం దారుణమని అన్నారు. దళితులపై దాడులకు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ పిలుపుమేరకు చేపట్టిన చలో కావలి కార్యక్రమాన్ని దళితులందరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెల్ అధ్యక్షులు పోలిమెట్ల ప్రేమ్ కుమార్, యర్రగుంట్ల భాగ్యారావు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బసు, టీడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియం, మల్లవరపు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

కాజాలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..

విశాలాంధ్ర-మంగళగిరి: నగరపాలక సంస్థ కాజా గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ఎస్టీ కాలనీలో జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు కార్యదర్శి నంబూరు రవి, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చి రెడ్డి, మేడ శ్రీనివాసరావు, మేడ నాగరాజు, చావలి శంకర్రావు, ఆర్ల నాగేశ్వరరావు, పాలేటి వాసుదేవరావు, ఆర్ల శివయ్య, చెన్ను అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అన్నాబత్తుని సత్యనారాయణ వర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 9న తెనాలిలో మాజీమంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ వర్ధంతి జరుగుతుందని ఏఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి అక్కడి నుండి కాలినడకన సత్యం ఘాట్ వరకు ర్యాలీ జరుగుతుందని తెలిపారు. అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ప్రతిఒక్కరూ మాస్కు ధరించి కోవిడ్ రూల్స్ పాటించి జయప్రదం చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్, తెనాలి సిటీ కాపురస్తుడు, **నారంశెట్టి లక్ష్మి సీతారామారావు** గారి కుమారుడైన **నారంశెట్టి రవిశంకర్** గారు ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని, గుంటూరు సిటీ కాపురస్తుడు మహమ్మద్ ఉమర్ ఫరూకి గారి కుమారుడు మహమ్మద్ ఖాజా ఫరూకి గారి వద్ద విక్రయ ఖరారుపడ్డారు.

ఆస్తి వివరములు: గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, శ్రీనగర్, 7వ లైన్, 7వ అడ్డ రోడ్డు ఎక్స్టెన్షన్ ఏరియా, మల్లిఖార్జున పేట 5వ లైను, 6వ అడ్డ రోడ్డు, సమీప డోర్ నెం 7-17-369/18/12రు గల గుంటూరు గ్రామ డి.నెం 189/B మింజుమలె చ.గ666.6/9లు స్థలములో ఉత్తరపు దరిన చ.గ.166-66లు స్థలమునకు హద్దులు
తూర్పు: ప్లాను దాఖలా అ. 25లు వెడల్పు గల రోడ్డు హద్దు ॥ అ.30లు **దక్షిణము:** మేకపాటి వెంకాయమ్మ గారి స్థలము హద్దు ॥ అ.50లు పడమర: మన్నే సీతమ్మ గారు ఇతరులకు విక్రయించిన స్థలము హద్దు ॥ అ.30లు ఉత్తరము: సోము రామచంద్రరావు గారి ఆస్తి హద్దు ॥ అ.50లు
ఈ హద్దుల మధ్య చ.గ 166-66లు లేక చ.మీ.139-34ర్లు ఖాళీ నివేశన స్థలము మాత్రము.
ఎగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై సర్వ స్వాధీన మరియు విక్రయాధికారములు గల మహమ్మద్ ఖాజా ఫరూకి గారికి బయానా రొక్కము చెల్లించి నా క్లయింట్ నారంశెట్టి రవిశంకర్ గారు విక్రయఖరారు పడ్డారు. షెడ్యూలు దాఖలా ఆస్తి విక్రయమునకు ఎవ్వరికైనను ఏమైనా అభ్యంతరములు లేదా ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీనుండి 15 దిన ములలోపు ఈ దిగువ అడ్రసుకు లిఖిత పూర్వకంగా తెలుపవలసినదిగా తెలియజేయడమైనది.

SAI SUNDEEP MANCHIKALAPUDI
ADVOCATE, HIGH COURT OF A.P
Address: 6-16-49, 3rd Floor, Mekapati Pride, 16/3, Arundelpet, Guntur - 522002
Mobile: 9441279495, 8331873318

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

బొల్లెద్దు జ్యోత్స్న D/o. సాగర్ బాబు. రెంటచింతల గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా. నేను రెంటచింతలలో ఒరిజినల్ సర్టిఫికెట్లు అయిన 10వ తరగతి **రోల్ నెం 1914125709, ఇంటర్ రోల్ నెం 2126 210685** వాటిని జిరాక్స్ తీసు కుని మా ఇంటికి వెళ్తుండగా నా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎక్కడో పోయినాయి. ఎవరికైనా దొరికిన యెడల 9502620447 నంబర్‌కు తెలియపరచగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, ఐపిడి కాలనీ, కొత్త లక్ష్మారెడ్డి నగర్, బికెపి ఫంక్షన్ హాల్ రోడ్డు, డోరు నెం.71-261రు కాపురస్తులు షేక్ మౌలాలి గారి కుమారుడు **షేక్ వలి (సెల్ : 88858 45007)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **K0672623** ఒరిజినల్‌ను ది.**23-12-2022**న నా ఇంటి వద్ద నుండి బైకుపై సంగడిగుంటలోని జిరాక్సు సెంటర్‌కు ఫొటో స్టాట్ నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

ఇ.పి. 101/2020, ఇన్ O.S 292/2015.
బిట్వీన్,
చొక్కా రోశయ్య - డి.హెచ్.ఆర్
వర్సెస్,
గోళ్ళ శ్రీనివాసరావు - జె.డి.ఆర్.

జె.డి.ఆర్ : గోళ్ళ శ్రీనివాసరావు తండ్రి సత్యనారాయణ C/o సుంకర రామారావు వాటర్ ప్లాంట్, రామాలయం మరియు ఇందిరా గాంధీ బొమ్మ మధ్య, 7వ లైను శ్రీనివాసరావు పేట, గుంటూరు జిల్లా.

పై ఇ.పి నందు జే.డీ.ఆర్ అయిన మీరు **OR 21, R 22, C.P.C** నోటీసుకు గాను **ది.23-1-2023న ఉదయం 10:30 నిమిషములకు,** స్వయం గాను లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలియజేయని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 23-1-2023.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణ రెడ్డి
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

దివ్యాంగులు, వృద్ధులకు చేయూత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గొట్టిపాడు పంచాయతీ పరిధిలోని వృద్ధులకు, దివ్యాంగులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆర్థిక సహాయం చేశారు. ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున 65 మందికి రూ.1 లక్ష 30 వేలు అందజేశారు. నాగభైరు కామేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సనావుల్లా, 15వ వార్డ్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత షేక్ అబ్దుల్ రవూఫ్, బివి రెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, షేక్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, మోహిద్దీన్, జమ్మలమడక ఆదిబాబు, శ్రీకాంత్ రెడ్డి, వలి, యుసూబ్ పాల్గొన్నారు.

ల్యాబ్‌ల ప్రారంభానికి చర్యలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ నిర్వహించే సీడ్స్ టెస్టింగ్ లాబరేటరీ సుమారు నాలుగు కోట్ల రూపాయలుపైగా నాబార్డ్ నిధులతో నిర్మించారు. అలాగే పెస్టిసైడ్స్ టెస్టింగ్ లేబరేటరీ, ఫర్టిలైజర్స్ టెస్టింగ్ లాబరేటరీ, బయో ఫెర్టిలైజర్స్ టెస్టింగ్ లాబరేటరీ నిర్మించారు. అవినిరుపయోగంగా ఉండటం చూసి ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఉపయోగంలోకి తీసుకు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి సర్పంచ్, ఉపసర్పంచ్ నిమ్మా విజయసాగర్, బాబు మండల ప్రజాప్రతినిదులు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీపీ సౌత్‌లో మూతపడ్డ గ్రంథాలయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం విజయపురి సౌత్‌లోని గ్రంథాలయం నిత్యం మూసి ఉంచడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, స్థానికులు గ్రంథాలయానికి వచ్చి తిరుగుముఖం పడుతున్నారు. ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. విజయపురిసౌత్ పర్యాటక కేంద్రం కావడంతో గ్రంథాలయానికి పాఠకులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి గ్రంథాలయాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

ఎస్సీలను మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం అచ్చంపేట మండల కేంద్రంలో వాగొడ్డు ఎస్సీ కాలనీలో శనివారం జరిగింది. ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీవాసులు సంఘ పెద్దలు వారి సమస్యలు నాయకులు ముందు వెల్లబోసుకున్నారు. ఎస్సీలు, ఎస్టీలు సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు వాడుకోవటం ఎస్సీలను మోసం చేయడమేనని, ఈ నిధులను దారి మళ్ళీస్తున్నారని ధ్వజమెత్తారు. మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని తురుమెళ్ళ గ్రామంలో శనివారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నీరు, పారిశుద్ధ్యంపై అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జలజీవన్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి మనిషికి రోజుకు 55 లీటర్ల మంచి నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గ్రామస్తులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య కోశాధికారి మృతికి సంతాపం

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల శ్రీ రణవీరాంజనేయ బ్రాహ్మణ సమాఖ్య కోశాధికారి యడ్లపాటి ఆంజనేయ శర్మ (73)శుక్రవారం మృతి చెందారు. యడ్లపాడులోని స్వగృహంలో ఉదయం హఠాత్తుగా గుండెపోటుకి గురై మరణించారు. నియోజకవర్గంలోని పలువురు ఈయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, బ్రాహ్మణ సంఘ నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి, కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

చీకటి జీవో రద్దు చేయాల్సిందే..

అఖిలపక్ష సమావేశంలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి డిమాండ్

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యాక్ట్ 1861 అనుసరించి తెచ్చిన చీకటి జీవో వన్ రద్దు చేయాల్సిందేనని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. శనివారం వినుకొండ పట్టణంలోని శివయ్య భవన్లో (సీపీఐ కార్యాలయంలో) ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోల్పోతున్నారన్నారు. పరిపాలన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు జరుపుకోవడానికి వీలులేదని ఏనాడో తెల్లదొరలు ఈ దేశంలో వదిలిపెట్టి వెళ్లిన పోలీస్ యాక్ట్‌ను జీవో నెంబర్ వన్ జోడించి చట్టం చేశామని, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు పాటించాలని లక్ష్మణ రేఖ గీయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు జీవించే హక్కుతో పాటు భావ ప్రకటన స్వేచ్ఛ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు, ర్యాలీలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. ఏమాత్రం అభివృద్ధినోచుకొని రాష్ట్ర ప్రజలు వైసీపీ పలన పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష పార్టీల సమావేశాలకు హాజరవుతున్న ప్రజలను చూసిన ముఖ్యమంత్రి భయపడి ఈ విధమైన జీవోలను తెచ్చి కట్టడి చేయాలనుకోవడం అవివేకమన్నారు. ఈ జీవో వెంటనే రద్దు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ప్రతిపక్ష పార్టీల తీవ్ర నిరసన జ్వాలలలో ప్రజా వ్యతిరేక జీవోలను ప్రతిఘటిస్తూ అవి అమలు చేయాలనుకునే పోలీసు వ్యవస్థపై సైతం తిరగబడతారని హెచ్చరించారు. టీడీపీ జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పీవీ సురేష్, సీపీఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, జనసేన జిల్లా నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆర్కే నాయుడు, రైతు సంఘం నాయకులు సురేష్ రాజా తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన జీవో రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు పటాన్ లాల్ ఖాన్, బూదాల చిన్న, ఎ.పవన్ కుమార్, ఆర్.వందనం, బీరం కోటేశ్వరరావు, నాగార్జున, సీపీఎం నాయకులు సురేష్ రాజా, ముని వెంకటేశ్వర్లు, షేక్ మదర్ వలి, అంగలకుదురు ఆంజనేయులు, యువజన సంఘం నాయకులు ప్రసాదు, నాని మల్లికార్జున, అంజయ్య, సాంబయ్య, లక్ష్మి, మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం వారు శివయ్య స్తూపం సెంటర్‌లో జీవో ప్రతులను దగ్ధం చేశారు.

ప్రసంగిస్తున్న మారుతి, పాల్గొన్న పలు పార్టీల నాయకులు

జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న అఖిలపక్షం నాయకులు

రోడ్డు బాధితులకు న్యాయం చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-దుర్గి : ట్రాఫిక్ దృష్ట్యా దుర్గి సెంటర్‌లో దుకాణాలు కోల్పోయిన చిరువ్యాపారులకు న్యాయం చేయాలని శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) మండల కార్యదర్శి కాలా శివయ్య, సహాయ కార్యదర్శి చిట్టిప్రోలు అమరేశ్వరరావు ఎస్సై వెంకటరమణను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జఠిలంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్డు వెడల్పుపై ఎస్సై దృష్టి సారించి అక్రమణలు తొలగించడం మంచి పరిణామన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా రోడ్డు ఆక్రమణలో దుకాణాలు కోల్పోయిన బాధితులకు త్వరగా ప్రత్యామ్నాయం చూపించి వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల వాహన రాకపోకలకు ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుండంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదన్నారు. రోడ్డు వెడల్పులో దుకాణాలు కోల్పోయిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం మధ్యాహ్నం భోజనాన్ని పెదకూరపాడు నియోజ కవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పరిశీలించారు. మిడ్ డే మీల్స్ బాగుందా లేదా అనే వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందించడం శుభపరిణామమని అన్నారు. ముఖ్యంగా నాడు-నేడు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, విద్యా కమిటీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఈదా సాంబిరెడ్డి, విద్యాశాఖ అధికారిని ఏకుల ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు శాంతి భూలక్ష్మితో రుచులతో కూడిన ఆహారాన్ని అందించటం శుభపరిణమమని అన్నారు. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ఎదుగుదలకు అనేక పథకాలు

విశాలాంధ్ర-వినుకొండ: పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకే ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పిల్లలు చదువుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతారని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని చెప్పారు. అంబేడ్కర్ నగర్ కాలనీవాసులు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. రానున్న రోజుల్లో వినుకొండను రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చేవిధంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో 12వ వార్డు ఇన్చార్జి మాట సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ బేతం గాబ్రియేలు, 30వ వార్డు కౌన్సిలర్ షకీలా, పట్టణ పార్టీ అధ్యక్షులు పీఎస్ ఖాన్, పార్టీ నాయకులు నరాలశెట్టి శ్రీనివాసరావు, యారం రామిరెడ్డి, కౌన్సిలర్లు పాపసాని బ్రహ్మయ్య. నంది నరసింహారావు, పులిపాటి రామారావు, మూర్తి, రెడ్డి నగేష్, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులకు విద్యార్థుల చేయూత

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమాన్ని నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సందర్శించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి వృద్ధులతో మాట్లాడారు. అనంతరం వారంతా కలిసి పోగుచేసిన నగదుతో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, కూరగాయలు, దుప్పట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు రాణి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి అనాథ వృద్ధులను సొంత వారిలా సేవలు చేస్తున్న గుమ్మడి వృద్ధాశ్రమం యాజమాన్యాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో అనాథలను, వృద్ధులను ఆదుకోవాలన్నారు. పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు ఇటువంటి చోట నిర్వహించుకొని ఆసరాగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫార్మసీ అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర-గురజాల : పట్టణంలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న గౌరీ శంకర్‌ను వినాయక యూనివర్సిటీ డాక్టర్ పట్టాతో సత్కరించింది. ఈ సంద ర్భంగా స్థానిక వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఫార్మాకాగ్నసీ సబ్జెక్టులో డాక్టరేట్ పట్టా పొందిన గౌరీ శంకర్‌ను కళాశాల డైరెక్టర్లు బడిదల శ్రీనివాసరావు, టి.యలమందరెడ్డి, మద్దినేని వెంకటేశ్వర్లు, ఉల్లి సుబ్బారావు, పోలు వెంకటరెడ్డి, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ విద్యార్థులు తదితరులు అభినందించారు.

సంస్కృతిని ప్రతిబింబించేవే ఎడ్ల పోటీలు: పీఆర్కే

విశాలాంధ్ర-రెంటచింతల: గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఎడ్ల పోటీలను ఆహ్లాదకర వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన సత్రశాలలో భక్త మల్లారెడ్డి అన్నదాన సత్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించే ఎడ్ల పోటీల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నిర్వాహకులు పులి ఓబుల్ రెడ్డి, ఎర్రెద్దు శ్రీనివాస్ రెడ్డి, నెమలి సీతారామిరెడ్డి,గాదె బ్రహ్మారెడ్డి, ఆరికట్ల కాశిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా కృషి చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు జన్మభూమి కమిటీలు కావాలా లేక జగన్ సచివాలయ వ్యవస్థ కావాలో 2024 ఎన్నికల్లో ప్రజలే తెల్చుకుంటారని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విజయభాస్కర కళ్యాణ మండపంలో దాచేపల్లి రూరల్ మండలంలోని గ్రామ సచివాలయం కన్వీనర్లు, గ్రామ వలంటీర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు అందరికి అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఈసారి 28 వేల మెజారిటీ కాదు 48 వేలు మెజారిటీతో గెలువబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గోట్టిపాటి భరత్, జడ్పీటీసీ సభ్యులు మూలగోండ్ల కృష్ణ కుమారి ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ బ్రహ్మ నాయుడు, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మునగా రమాదేవి పున్నారావు, సీనియర్ నాయకులు కోపుల సాంబయ్య, ఎంపీడీఓ మహాలక్ష్మి, పట్టణ కన్వీనర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

మొక్కలన్నీ బతికేలా బాధ్యత వహించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన ప్రతి మొక్క బతికేలా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఎంపిడివో పేరుమీన శీతారామయ్య అన్నారు. జగనన్న పచ్చ తోరణంలో భాగంగా మండలంలోని కొత్తలూరు, శావల్యాపురం గ్రామాలలో రోడ్డు ప్రక్కన నాటిన మొక్కలను శనివారం ఆయన పరిశీలించారు. శావల్యాపురం గ్రామంలో రైతు వెంకటరెడ్డి వేసిన తైవాన్ జామ తోటను పరిశీలించారు. అక్కడ పంటకు తెగుళ్ల సోకి చెడిపోవడంతో రైతులు మొక్కలు తీసివేయడాన్ని గమనించి, కొత్త మొక్కలు నాటాలని రైతుకు తెలియజేశారు. తిరిగి సాగు చేస్తేనే ప్రభుత్వం అందించే రాయితీలు వర్తిస్తాయని, లేని యెడల ఇప్పటి వరకు ఇచ్చిన రాయితీలు తిరిగి ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. ఏపీవో రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు హనుమంతరావు, వజ్రక్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గురు రాజుల తిరునాళ్ళ మహోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పెద్దకూరపాడులో ఈ నెల 9వ తేదీన ముగ్గురు రాజుల తిరునాళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఎం చర్చి కమిటీ నెంబర్లు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ తిరునాళ్ళ మహోత్సవంలో ఆర్‌సీఎం పీఠాధిపతులు, ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో మంజూరైన 146 పెన్షన్లను శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారని జీవి ఆంజనేయులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 2019 వరకు వినుకొండలో 3,592 మందికి కేవలం రూ.42,18,500 పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తే, ప్రస్తుత తమ ప్రభుత్వంలో మేము 5,281 మందికి రూ.1,48,05,750 నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వంపై బురద జల్లడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపటానికే చీకటి జీఓ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలన ప్రజల్లో చర్చ జరుగుతుందని, ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కూడా ఉందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శనివారం తన నివాసంలో మాట్లాడుతూ చంద్రబాబు సభలకు పోటెత్తుతున్న జన సందోహం ఒకవైపు, మరోవైపు జనవరి 27 నుంచి నారా లోకేష్ పాదయాత్ర కూడా మొదలౌతున్న నేపథ్యంలో జగన్‌కు భయం పట్టుకుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జీవో తెచ్చారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ఎంత అణచివేయాలని చూస్తే ప్రజలు అంత ఎగసిపడతారని, ఉద్యమం అంత తిరుగుబాటు రాబోతుందని జోస్యం చెప్పారు.

రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా అల్లాభక్షు

విశాలాంధ్ర-మాచవరం : రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా షేక్ అల్లాభక్షును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం విజయవాడలో రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా చిలకలపూడి పాపా రావు, ఉపాధ్యక్షులుగా షేక్ అల్లాభక్షు పల్నాడు జిల్లా మాచవరం మండలం తురకపాలెం సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మాచవరంలో అల్లాభక్షు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర సర్పంచ్‌లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తనకు రాజకీయపరంగా అవకాశం కల్పించిన ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మండల ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కమిటీలో స్థానం పొందిన అల్లాభక్షును మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, తురకపాలెం గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల తోడ్పాటు

విశాలాంధ్ర-కొల్లూరు : పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాల అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు అందజేయడానికి ముందుకు వచ్చారు. శనివారం వకొల్లూరులోని బాలురోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 1969-70 పదోతరగతి విద్యార్థులు బాలురు, బాలికోన్నత పాఠశాలలకు రూ. 96 వేలు విలువైన మూడు బీరువాలు, రెండు పాఠశాలలకు రూ. 2 లక్షల నగదు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అదే బ్యాచ్‌కు చెందిన నాగళ్ల నరహరి అతని భార్య సీతమ్మ జ్ఞాపకార్థం 14 మందికి రూ. 56 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కె.నాగపాప, పూర్వ విద్యార్థులు ఎం.నాగభూషణం, సీహెచ్. సాయిబాబు, ఎన్.రాజశేఖర్, కె.రమేష్‌కుమార్, కె.బాబురావు, జి.తాతారావు, బి.లక్ష్మిప్రసాద్, ఎస్.భరత్‌కుమార్, బి.మనోహర్ పాల్గొన్నారు.

పీహెచ్సీ పరిధిలో టీబీ సర్వే

విశాలాంధ్ర - నిజాంపట్నం : కూచినపూడి పంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టీబీ సర్వే నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఎవరికైన వ్యాధి లక్షణాలు ఉన్నాయా అని పరిశీలించారు. టీబీ బాక్టీరియ ఒకరి నుండి మరొకరికి వ్యాపించే వ్యాధి అని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కూచినపూడి పీహెచ్సీ సూపర్ వైజర్ మురళి తెలిపారు. రెండు వారాలకి మించి దగ్గు ఉన్న అకారణంగా బరువు తగ్గుతున్న వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ లక్షణాలుగా ఉన్న వారికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయిస్తున్నామన్నారు. రోగులకు ఆరు నెలలు ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యాధిని ముందుగానే నిర్ధారిస్తే నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర రావు, చంద్ర, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పీఎంఏవై గ్రామీణ్ పథకం లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద మండలంలో 1195 మంది లబ్ధిదారులు ఎంపిక అయ్యారని వీరందరికీ రిజిస్ట్రేషన్, జీవో టాకింగ్ పూర్తి చేశారన్నారు. గృహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు మెటీరియల్ తోలుకున్న తర్వాత రూ.5 వేలు, బేస్ మట్టం లెవెల్ కు రూ.51,680, లేటిల్ లెవెల్ కు రూ. 47,340, రూఫ్ లెవెల్ కు రూ.46,180, కంప్లిషన్ కింద రూ.20,760 మొత్తం రూ.1,80,000 రూపాయలను ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.లబ్ధిదారుల్లో ఎవరైనా డ్వాక్రా మహిళలు వారికి రూ.35 వేలు లోను ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ లక్ష్మీనారాయణ ఉన్నారు.

వ్యవసాయ పరిశోధనలు క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధనలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడం ద్వారా అన్నదాతల సంక్షేమానికి కృషి చేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన 52వ వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి రెండవ రోజు సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక రైతులందరూ వ్యవసాయాన్ని వాణిజ్యపరంగా చేసి ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. ప్రధాన శాస్త్రవేత్తలు, అగ్రి బిజినెస్ ప్రతినిధులు, ఔత్సాహిక యువ రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సభలో పలువురు శాస్త్రవేత్తలు తమ పరిశోధనా అంశాలను వెల్లడించారు. బెంగళూరుకు చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీదేవి మాట్లాడుతూ చీడపీడల నివారణలో జీవ నియంత్రణ ప్రాముఖ్యత గురించి వివరించగా, లాం ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.శిరీష ఉద్యాన పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ-కొబ్బరిని ఆశించే సర్పిలాకార తెల్లదోమ, మిరప పంటను ఆశించే నల్ల తామర పురుగు నివారణ పద్ధతులపై ప్రసంగించారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ టి.సుశీల తన పూల పెంపకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టి.శ్రీనిధి, యువ ఔత్సాహిక రైతు సందీప్ కన్నన్, ఆంధ్రప్రదేశ్ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ త్రివిక్రమ రెడ్డి, శాశ్వత కార్యనిర్వాహక సభ్యులు ఏపీ అగ్రిమిషన్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్.ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డాక్టర్ పి.రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ గుత్తా రామారావు, లాం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జి.సుబ్బా రావు, కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ విస్తరణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.ముకుంద రావు వందన సమర్పణ చేశారు.

యువశక్తి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : జనసేన అధినేత ఈ నెల 12న రంగస్థలంలో ఏర్పాటు చేస్తున్న జనసేన యువశక్తి భారీ బహిరంగ సభకు వేలాదిగా విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గంటుపల్లి తులసి కుమారి, సహాయ కార్యదర్శి నామన వెంకట శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక చీల్ రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో యువశక్తి కార్యక్రమాలు పోస్టులను ఆవిష్కరించారు. అనంతరం మెగా ఫ్యామిలీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనను ప్రకటించారు. ఈ సందర్భంగా కార్యదర్శి తులసి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత భవిత కోసం భవిష్యత్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేస్తున్న యువశక్తి కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల యువతి యువకులు విజయవంతం చేయవలసిందిగా కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి నామన వెంకట శ్రీమన్నారాయణ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా రంగస్థలంలో జరిగే యువశక్తి కార్యక్రమంలో నేటి యువత పాల్గొని బంగారు భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ సూచనలను ఆలోచన విధానాలను అనుసరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజాకు మైండ్ చెదిరింది అన్న విషయాన్ని గమనించాలని సూచించారు. పిచ్చి ప్రేలాపణలు పేలి మెగా ఫ్యామిలీపై అనుచితుల వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోరని తెలిపారు. మణికంఠ, సుజిత్, ఆదిశేషు, వాసు పాల్గొన్నారు.

యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - నిజాంపట్నం : యూటిఎఫ్ నిజాంపట్నం మండలం నూతన కార్యవర్గ ఎన్నికను శనివారం నిజాంపట్నం యూటిఎఫ్ కార్యా లయంలో జరిగింది. ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా అధ్యక్షులు కుమార్ జె.వినయ్ కుమార్, ఆర్థిక కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా జి.శాంతారావు, జిల్లా కార్యదర్శులు ఎంపీబీ సుబ్రహ్మణ్య, ఎం.వెంకయ్య వ్యహరించారు. మండల అధ్యక్షులు సిహెచ్.బాపయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఉద్యమాలకు ఉపాధ్యాయులు అందరూ సంసిద్ధులు కావాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికలో నూతన మండల అధ్యక్షులుగా డి.హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్. గణేష్ రావు, గౌరవాధ్యక్షులుగా వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా షేక్.అబుల్ మాలిక్, లావణ్యలు, కోశాధికారిగా కె.రాజేష్, సీపీఎస్ కన్వీనర్‌గా ఓ.నాగరాజు మహిళా కార్యదర్శిగా ఎన్.పాప, జిల్లా కౌన్సిలర్స్‌గా బి.వి.రమణ, పి.రామకృష్ణ, డి.సహదేవరావు, నాగ బసవయ్య, ఏడుకొండలు, మాణిక్యరావు, పార్వతమ్మ, ఎం రాము, మండల కార్యదర్శి కె.వి శ్రీనివాస్, ఎండి హుస్సేన్, పి సుబ్బారావు, పి మధుబాబు, ఎం లక్ష్మణరావు, ఎస్తేరు రాణి, కే చంద్రయ్య, రహమతుల్లా, అల్తాఫ్ హుస్సేన్, వై సాయిబాబు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గంను యూటిఎఫ్ జిల్లా శాఖ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ఇదేనా దళితులపై ప్రేమ?: సాయిబాబా

విశాలాంధ్ర - భట్టిప్రోలు : దళితుల సబ్ ప్లాన్ నిధులు రూ.7వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి వారిని మోసం చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుచూ దళిత ప్రజల అభ్యున్నతికి బడ్జెట్లో 19 శాతం నిధులు, గిరిజనులకు 7 శాతం నిధులు కేటాయించాలని రాజ్యాంగం ఇచ్చిన హక్కును సీఎం జగన్ తుంగలో తొక్కారన్నారు. గత ప్రభుత్వంలో దళిత, గిరిజనుల సామాజిక అభివృద్ధికి 27 పథకాలను అమలు చేస్తే, జగన్ ఆ పథకాలన్నీ రద్దు చేశారని ఎద్దేవా చేసారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపుపై ఆ శాఖధికారిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దీన స్థితిలో అధికారులు ఉండటం సిగ్గుచేటని సాయిబాబా అన్నారు. రాష్ట్ర జనాభాలో 1 కోటి, 40 లక్షలున్న దళిత, గిరిజనులకు దక్కాల్సిన నిధులను నవ రత్నాలకు మళ్ళించిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. ఇప్పటికైనా దళిత గిరిజన ప్రజలు వాస్తవాలు గ్రహించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత గిరిజనులకు వచ్చే పథకాలను కూడా రాకుండా చేసిన ఘనత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేనని సాయిబాబా ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన చట్ట ప్రకారం బడ్జెట్లో కేటాయింపు చేసిన సబ్ ప్లాన్ నిధులు దళిత గిరిజనులకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దళిత నాయకులు కంభం సుధీర్, సువ్వా బాబురావు, మంద్రు గిరి, సునీల్, శ్రీను, మోహనరావు, దానియేలు, చిలకా నాంచారయ్య, కట్టా శరత్ పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయ సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : గ్రంథాలయంలో పాఠకుల కోసం ఏర్పాటుచేసిన పుస్తకాల కూర్పు, పుస్తకాల కోసం ఆన్‌లైన్ చేసిన విధానము ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్మన్ బత్తుల దేవానంద్‌ను ఆకర్షించింది. శనివారం శాఖ గ్రంథాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసి పుస్తకాలను, రికార్డులను, వస్తువులను తనిఖీ చేసి నిర్వాహకులు ఏ.శివాజీ గణేషన్‌ను, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలోని మౌలిక వసతులను గురించి పాఠకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రంథాలయమునకు కావలసిన సరికొత్త పుస్తకాలను ప్రభుత్వం ద్వారా తెప్పించి పాఠకులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవలసినదిగా తెలియజేశారు. జిల్లా స్థాయి ఏర్పాట్లు విషయమై ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SYEDA SADIQA** (Old Name) W/o. **AZHAR BASHA SYED** is currently resident at #15230 NW Evelyn ST, Portland Oregon USA have changed Given Name as **SADIQA** and Surname as **SYEDA** vide Affidavit date 06-Jan-2023 Sworn before notary Mohammad Sharif Bohlool Portland, Oregon, USA. Hereafter my name is **SADIQA SYEDA.**

Court Notice
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE:GUNTUR
O.S No: 411 /2017

Between:
Battula Venkatravamma & Others - Plaintiffs
And
Battula Venkatramaiah & Others - Defendants

To,
D-3:Nambula Kumari, W/o. Venkateswarlu, Kotha Ganesunipadu Village, Piduguralla Mandal, Palnadu Dist.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేకసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచు న్నందున మీకు నోటీసులను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుమని ది: 18-01-2023కి వాయిదా వేసినారు.కావున ఆరోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

వాయిదా తేది: 18-01-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

T. త్రిపుర సుందరి,
వాదుల తరపు న్యాయవాది,
5/1 బ్రాడీపేట పేట, గుంటూరు.

బహిరంగ ప్రకటన

మాక్లయింట్లు గుంటూరుజిల్లా, మంగళగిరి(మం), నూతక్కి(గ్రా) కాపురస్తులు 1) శ్రీ కుర్రి సాంబి రెడ్డి, తండ్రి.కుర్రి తాతిరెడ్డి, 2)శ్రీ కుర్రి నీరజ్ రెడ్డి, తండ్రి. కుర్రి సాంబిరెడ్డి గార్ల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా, మా 1వ క్లయింటుకు భార్య, రెండవ క్లయింటుకు తల్లి గారు అయిన శ్రీమతి కుర్రి శ్రీలత@లత గారు మంచి వ్యక్తతతో, స్వబుద్ధితో షెడ్యూలు దాఖలా ఆస్తులు గూర్చి ది.19-09-2022న వీలునామా వ్రాసి మంగళగిరి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు రిజిష్టరు చేయించినారు. దరిమిలా ది.02-12-2022న కుర్రి శ్రీలత @ లత గారు మరణించినారు. కుర్రి శ్రీలత ఉరఫ్ లత గారు ది.19-09-2022వ తేదీన వ్రాసిన వీలునామా ఆమె చివరి వీలునామా అయి పుస్తుది కుర్రి శ్రీలత ఉరఫ్ లత గారు మరణించిన తరువాత దిగువ షెడ్యూలు దాఖలా 1వ అయిటం ఆస్తి మాక్లయింటు కుర్రి సాంబిరెడ్డి గారికి 2వ అయిటం ఆస్తి మాక్లయింటు కుర్రి నీరజ్ రెడ్డి గారికి సంక్రమించి వారి స్వాధీనానుభవ హక్కు భుక్తములలో వుండియున్నది. షెడ్యూలు దాఖలా ఆస్తులకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకములు, టైటిల్ డీడ్ పుస్తకాలు పొందుటకు మరియు రెవిన్యూరికార్డుల యందు వారిపేర్లు నమోదు చేయించుకొనుటకు మాక్లయింట్లు మంగళగిరి తహసీల్దారు గారి ఆఫీసు నందు అర్జీ దాఖలుచేసి యున్నారు. ఎవరికైనా షెడ్యూలు దాఖలా ఆస్తులకు సంబంధించి ఏమైనా క్లయిములు, అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజులలోగా మమ్ములనుగాని, మాక్లయింట్లను గాని లిఖిత పూర్వకంగా సంప్రదించగలరు. గడువు తీరిన తరువాతవచ్చు అభ్యంతరాలు పరిశీలించబడవు.

షెడ్యూల్-1:కుర్రి సాంబిరెడ్డిగారికి చెందిన **1వ అయిటం ఆస్తి:** గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥ యిలాక మంగళగిరి(మం), రామచంద్రాపురం గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన రామచంద్రపురం గ్రామం తాలూకా డి.నెం.160-2రు బాపతు య.0-93సెంట్లు శేరి మెరక భూమికి **హద్దులు. తూర్పు:** భీమిరెడ్డి నాగవర్ధిని గారి భూమి హద్దు, **దక్షిణం:** భీమిరెడ్డి భారతీ గారి భూమిహద్దు,**పడమర:**బోళ్ల సాంబిరెడ్డి,కలకోట కవిత గార్ల భూమి హద్దు. **ఉత్తరం:**సర్కారు వారి ఆర్ అండ్ బి రోడ్డు హద్దు. ఈ హద్దులు మధ్య గల య.0-93సెంట్లు లేక హె.0-3763ర్లు జాయింటున భాగలబ్ధమైన 1/2వ వంతు య.0-46 1/2 సెంట్లు లేక హె.0-1881 ర్లు శేరి మెరక భూమిన్నీ సదరు భూమికి లోగడనుండి ఉన్న సమస్త నీటి వసరులు, యీజ్‌మెంట్ హక్కులతో సహా. **షెడ్యూల్-2:**కుర్రి నీరజ్ రెడ్డిగారికి చెందిన **2వ అయిటం ఆస్తి:** గుంటూరు డి॥,మంగళగిరి సబ్.డి॥ యిలాకా మంగళగిరి(మం), రామచంద్రాపురం గ్రామపంచాయతీ ఏరియాలోచేరిన రామ చంద్రపురం గ్రామం తాలూకా దస్తావేజు దాఖల డి.నెంబర్ 250-3ఏరు ప్రస్తుత రెవెన్యూ డివిజన్ దాఖల డి. నెంబర్ 250-3ఏ2రు బాపతు య.0.72సెంట్లు శేరి మెరక భూమికి **హద్దులు. తూర్పు:**సర్కారు వారి రోడ్డుహద్దు,**దక్షిణం:** కుర్రి మల్లికార్జున రెడ్డి గారి భూమి హద్దు, **పడమర:**కుర్రి జయశ్రీ గారి భూమి హద్దు,**ఉత్తరం:** ఆళ్ల ఐశ్వర్య,ఆళ్ల అఖిలా గార్ల భూమి హద్దు. యీహద్దుల మధ్య య.0.72 సెంట్లు లేక హె.0.2913 ర్లు శేరి మెరక భూమిన్నీ సదరు భూమికి లోగడ నుండి ఉన్న సమస్త నీటి వసరులు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

వుయ్యూరు బాపిరెడ్డి,B.Com.,B.L, **ఈమని వరలక్ష్మి,**M.A.,B.L,
ఈమని అశోక్ రెడ్డి, B.Com.,B.L
హెడ్ పోస్టాఫీసు ఎదురు, మంగళగిరి, గుంటూరు జిల్లా.
సెల్ : 9849531449, 9247768630
మంగళగిరి తేది: 07-01-2023